# విభావన

(సాహితీ వ్యాస సంపుటి)

**డాక్టర్ జి.వి సుబ్రహ్మణ్యం**

ప్రచురణ

**జీవియస్ సాహితీ కళాపీఠం**

హైదరాబాదు

**VIBHAVANA**
(An Anthology of essays on Modern Literary Personalities)
by **Dr. G.V. Subrahmanyam** , (Rtd) Professor of Telugu
(Central Sahitya Akademi Award Winner)

© Author

First Edition : September - 1998

Copies : 1000

Price : Rs. 50/-

Publishers:

**G.V. Sahiti kala peetham**
Srivani, 1-8-702/105, Nallakunta
Hydeabad - 500044 Ph : 7633275

Copies available with

**1. Visalandhra Book House**
4-1-435, Vigyana Bhavan, Bank Street
Hyderabad - 500 001, and other Branches

**2. Navodaya Book Sellers**
in Front of Arya Samaj, Kachiguda, Hyderabad 500 027

Composed and printed by:
**Sri Datta Sai Graphics**
Srinvani, 1-8-702/105,
Nallakunta
Hyderabad - 500044.
Ph: 7633275, 3020179

చరిత్ర పరిశోధన చతురాననులు

నిరంతర ధర్మకార్య దీక్షా పరతంత్రులు

మూసీపత్రికా వ్యవస్థాపక సంపాదకులు

మానవీయ మూల్యాల మహనీయ పోషకులు

ఆప్తమిత్రులు

**శ్రీ బి.యన్. శాస్త్రి గారికి**

ప్రేమతో

అంకితం

ఎవని యడుగుల దరిఁజేరు రవళి వినిన
కాలగర్భాన నిద్రించు గండశిలలు
శాసనాక్షర పులకిత చతురలగుచు
తలఁచుచుండును పూర్వగాథాలహరులు

ఎవని చూపులు ప్రసరించు హేలఁ దలఁచి
రాజవంశాల చరితలు రక్తిమీఱ
ముసుగు లెడఁజేసి లోగుట్టు మురిపె మలర
చెప్పుకొనఁజూచు వాఙ్మయస్నేహరుచుల –

బీయన్ శాస్త్రి యతండు మేరునగగంభీరుండు, ధీరుండు, నే
చాయన్ జూచిన తెల్గుజాతి కథకున్ సత్యాశ్రయుండై వెలుం
గీయన్ జాలిన ధీవిశాలు, దలఘుం, దేకైక ఘంటమ్ముతో
వ్రాయన్ బూనిన భారతీయ చరితల్ పల్కున్ తదభ్యున్నతుల్.

విశ్వవిద్యాలయా లవి విశ్వయత్న
ములను జేసియు సాధింప వలనుపడని
ఘనచరిత్రను సృష్టింపఁ గల్గినాఁడు;
తలఁప నతఁడొక్క విశ్వవిద్యాలయమ్ము.

ఉద్యోగములకంటె సద్యోగమే మిన్న
　　యని ప్రకటించిన ఆఢ్యుఁ డతఁడు
విష్ణుకుండిన గాథ వెలుఁగుతో నింపిన
　　పరిశోధన పరమేశ్వరుఁ డతండు
అరకొరగా నున్న ఆంధ్రుల సాంఘిక
　　చరితను రక్షించు చక్రి యతఁడు
మూలమూలలు నున్న ముగ్ధ మందిరముల
　　నడిచి దర్శించిన నాథుఁ డతఁడు

తెలుఁగునాటను తిరుగని తెరవు లేదు
శాసనాలను చదువని సదము లేదు
పేరు నరసింహుఁడైనను ప్రేమ మీర
నభవుఁ గొల్చెడి అద్వైతి; అమృతమూర్తి.

మా కేచింతయు లేదు తెల్గులకథామాధుర్యముల్ పంచునా
రాకాచంద్రులు ధీవిశాలు రట మల్లంపల్లులున్ లక్ష్మణుల్
ఆకైలాసము చేరనేగి రని; బీయన్ శాస్త్రి తా నొక్కఁడే
ఆ కార్యంబులు తీర్పఁబూన నిజసామర్థ్యంబు నిండారగాన్.

అతఁడు నాపట్ల స్నేహ మవ్యాజముగను
పరవుచుండును; నాదైన భాగ్య మద్ది;
ఇచ్చుటయొకాని తీసికో నిచ్చగింపఁ
డతని కేమిత్తు? అక్షరనతిని తప్ప.

మిత్రమా!
పట్టములు నీకు పట్టని పెట్టునగలు
చుట్టములు నీకు శాసన ఘట్టతతులు
మెప్పులను గోరి యెప్పుడు మెలఁగలేదు
నీవ నరసింహ శాస్త్రివి నిక్కముగను.

ఆంధ్రదేశము ఋణపడే నన్న! నీకు
ఎన్ని చేసిన తక్కువే యెన్ని చూడ!
నీకు నాయందుఁ గల చెల్మి నెమ్మిఁదలఁచి
ఈ 'విభావన' కృతి నిత్తు; ఏలుకొనుము.

10-9-1998 — జి.వి. సుబ్రహ్మణ్యం

# ప్రశంస

పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయ విశిష్ట పురస్కారాన్ని సుప్రసిద్ధ పరిశోధకుడు, చరిత్రకారుడు, సృజనాత్మక రచయిత శ్రీ బి.ఎన్.శాస్త్రి గారికి 1997 డిసెంబర్ 2వ తేదీన ప్రదానం చేస్తున్న సందర్భంలో వారిని గురించి సమర్పిస్తున్న పరిచయ ప్రశంస.

తెలుగు జాతి వైభవోన్నతులను, చరిత్ర చీకటికోణాలను గురించి వేలాది శాసనాల నడిగి సాక్ష్యాధారాలను పట్టుకొచ్చిన చారిత్రక భగీరథుడు శ్రీ బి.ఎన్.శాస్త్రి.

బి.ఎన్.శాస్త్రిగారు సుఖ్యాతులైన భిన్నూరి నరసింహశాస్త్రిగారు 1931 మార్చి, 1వ తేదీన నల్లగొండ జిల్లా వలిగొండ గ్రామంలో జన్మించారు. జననీ జనకులు సరస్వతమ్మ, రామకృష్ణయ్యగార్లు, ఉర్దూ మాధ్యమంగా బి.ఎ.డిగ్రీ చదివి ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఎం.ఏ తీసుకున్నారు. దానికి తోడు సంస్కృత, పాళీ, ప్రాకృత భాషల్లో విశేషమైన పరిజ్ఞాన సముపార్జనం చేశారు. అభిరుచి, అభినివేశం, వృత్తి, ప్రవృత్తి అన్నీ ఒక్కటై వారిని ముందుకు నడిపించాయి. ఒక అవాంతరంగా సాగిన పదేళ్ళ ఉపాధ్యాయ జీవితానికి స్వస్తి పలికించాయి. బి.ఎన్.శాస్త్రి సమగ్రాంధ్ర చరిత్ర నిర్మాణ సంకల్ప గరిష్ఠుడై దారీ, తెన్నూ, ఎండా, వానా ఆకలీ, దప్పీ ఎరుగని అంతులేని ప్రయాణం సాగించాడు. దక్షిణ భారతదేశంలో సుమారు 7000గ్రామాలు పర్యటించారు. ఎక్కడెక్కడో మగ్గిపోయిన సుమారు 400 శాసనాలను తానై కనుగొన్నారు. వాటిని కళ్ళకద్దుకొని పరిష్కరించి ప్రకటించడంలో నిమగ్నమయ్యారు. మరో 1000 ఇతర శాసనాలను కూడా ఆయన కనుగొన్నారు. వాటిని కళ్ళకద్దుకొని పరిష్కరించి ప్రకటించడంలో నిమగ్నమయ్యారు. మరో 1000 ఇతర శాసనాలను కూడా ఆయన పరిష్కిరించారు.

తెలంగాణాలో ఉన్న శాసనాలను సేకరించనిదే ఆంధ్రుల చరిత్ర నిర్మాణం సమగ్రం కాదని కొమర్రాజు లక్ష్మణరావుగారి అభిప్రాయాన్ని గుర్తించి, అటువంటి మహనీయుల నెరవేరని ఆశయాలను గమ్యాలను కూడా బి.ఎన్.శాస్త్రిగారు పరిపూర్తి చేశారు.

ఆంధ్రుల చరిత్రలో ఇక్ష్వాకుల తర్వాత కొంత శూన్యం ఉండేది. ఆ శూన్యాన్ని పూరించి ఆకాలపు రాజులు విష్ణుకుండినుల స్థానాన్ని స్పష్టం చేశారు. వారి తొలి రాజధాని ఇంద్రపాలనగర మని (నేటి తుమ్మలగూడెం) శాస్త్రిగారు నిరూపించారు. సురవరం ప్రతాపరెడ్డి గారి ఆంధ్రుల సాంఘిక చరిత్ర 11వ శతాబ్దం నుండి కుంఫిణీ యుగం వరకు సాగగా బి.ఎన్. శాస్త్రిగారు శాతవాహనులకు పూర్వం నుంచి, చాళుక్యుల కాలం వరకు వున్న సంస్కృతీ విశేషాలను తమ 'ఆంధ్రుల సాంఘిక చరిత్రలో కెక్కించి ప్రతాపరెడ్డి సంకల్పాన్ని పూర్తి చేశారు.

మహాసంస్థలు కోశాలకొద్దీ ధనం వెచ్చించి చేపట్టేంత బృహత్ కార్యం 'భారతదేశ చరిత్ర – సంస్కృతి' నిర్మాణం దాన్ని 27 సంపుటాలుగా రచించడమన్నది శాస్త్రిగారు తానొక్కడే చేపట్టిన జీవితాశయం. ఇప్పటికే 10 సంపుటాలు ప్రకటించారు. మరో పది సంపుటాలు అచ్చులో వున్నాయి. మరొక ప్రక్క మండల సర్వస్వం పేర జిల్లా విజ్ఞాన సర్వస్వ నిర్మాణ ప్రణాళికను చేపట్టి నల్లగొండ, అదిలాబాదు, మహబూబ్‌నగర్ జిల్లా సర్వస్వాలు ప్రచురించారు.

ఏళ్ళకొద్దీ పూళ్ళకొద్దీ తవ్వి చారిత్రక వారాశిని రాశిబోసి ఆ సంపదను గ్రంథస్థం చేసిన ఆపారపరిశోధనా శ్రమజీవి శ్రీభిన్నూరి నరసింహశాస్త్రిగారు. 'ఆంధ్రుల సాంఘిక చరిత్ర', 'ఆంధ్రదేశ చరిత్ర – సంస్కృతి' (మూడు భాగాలు) 'భారతదేశ చరిత్ర – సంస్కృతి' (1–10 భాగాలు) వెలువరించారు. 'శాసనసంపుటి', త్రిపురాంతకదేవాలయ శాసనములు', 'కందూరు చోడుల శాసనములు', 'ముఖలింగదేవాలయ చరిత్ర – శాసనములు', 'బెజవాడ దుర్గా మల్లేశ్వర శాసనములు', 'గోలకొండ చరిత్ర – సంస్కృతి శాసనములు' వంటి అనేక శాసన గ్రంథాలు వెలువరించారు.

సృజనాత్మక రచయితగా 'రెండు నాటికలు', 'నీరాజనం', 'కిరాయిదారు', 'గ్రామజీవనం', 'సహకారం' వంటి నాటికలు, 'పరివర్తం', 'రాధ', 'తుక్కాదేవి', 'జీవనపథం', 'విప్లవజ్వాల', 'సంధ్యారాగం' వంటి నవలలు, అనేక బాల సాహిత్య గ్రంథాలు వెలయించారు.

'మూసీ' అనే పత్రికకు సంపాదకత్వం వహించి నడిపారు. కొంతకాలం కిందట ఆగిపోయిన ఈ పత్రికను తిరిగి నడుపుతున్నారు.

వ్యక్తిగత జీవితంలో కూడా స్నేహశీలిగా, సౌజన్యమూర్తిగా, వదాన్యునిగా చిరపరిచితుడైన శాస్త్రిగారు అనేక డాక్టరేట్ పట్టాల పెట్టుగా పరిశోధక, విమర్శలోకం మెప్పుపొందారు. ఆయన రాశిబోసిన పరిశోధన సామగ్రి అనేక తరాల చరిత్ర పరిశోధకులకు తరగని గని. తెలుగు విశ్వవిద్యాలయం సాహితీ పురస్కారం, బూర్గుల రామకృష్ణారావు స్మారక పురస్కారం, యువకళావాహిని పురస్కారం, చకిలం శ్రీనివాసరావు స్మారక పురస్కారం వంటి ఎన్నో గౌరవాలు వీరికి లభించాయి. ఇప్పుడు పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం విశిష్ట పురస్కారం అందించి సత్కరిస్తున్నది. ఆశ్చర్యం గొల్పే చారిత్రక సంపదను అందించి ధన్యతనందిన మీకు జేజేలు పలుకుతున్నది.

**– నాయని కృష్ణకుమారి,** ఉపాధ్యక్షురాలు
పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం

# మనవి

సుప్రసిద్ధ సాహితీ విమర్శకుడు, పరిశోధకుడు, రచయిత, మహోవక్త అయిన ఆచార్య జి.వి. సుబ్రహ్మణ్యంగారి షష్టిపూర్తి సందర్భంగా 1996 సెప్టెంబరు 10వ తేదీన జీవియస్ సాహితీకళాపీఠం అవతరించింది. ఆ సంస్థ లక్ష్యాలలో ముఖ్యమైనవి: తెలుగు సాహిత్య విమర్శ సమున్నత ప్రమాణాలతో సాగటానికి కావలసిన అవగాహనకు. పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం వారి సౌజన్యంతో వారికి కృతజ్ఞతలతో ఏర్పరచటం. ప్రపంచభాషాసాహిత్యాలలో వస్తున్న ఆధునిక దోరణులను అధ్యయనం చేస్తూ భారతీయమైన అస్తిత్వాన్నీ, వ్యక్తిత్వాన్నీ నిలుపగలిగిన కళాశాస్త్రరంగాలలో కృషిచేయటం. తులనాత్మక అధ్యయనానికి దోహదం కలిగించటం ద్వారా తెలుగు సాహిత్యంలో వెలువడే వివిధ ప్రక్రియలకు సైద్ధాంతికచ దార్శనిక, అనుశీలనాత్మక, సామాజిక, చారిత్రక భూమికల అవగాహనను పెంపొందించటం. సమాజానికీ సాహిత్యానికీ, సాహిత్య విమర్శకూ ఉన్న సంబంధాలను ఆయా కాలాలలో సమీక్షించటం.

ఈ లక్ష్యాలను సాధించటానికై కార్యక్రమాలను రూపొందించటం జరుగుతుంది. వివిధ చర్చలు, సదస్సులు, సమావేశాలు, ప్రచురణలుచ సాహితీసాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడతాయి. జీవియస్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని, ప్రతియేటా సెప్టెంబరు 10వ తేదీన జీవియస్ సాహితీ పురస్కారాన్ని ఉత్తమ సాహితీ విమర్శకునికి అందించటం జరుగుతుంది. ఆనాడు పదివేల రూపాయల నగదు, ప్రశంసాపత్రం శాలువాతో పురస్కారర గ్రహీతను ఒక సభలో సత్కరిస్తాం.

జీవియస్ సాహితీ పురస్కార గ్రహీతల ఎంపికలో పాటించే మార్గదర్శక సూత్రాలను ఆచార్య జి.వి. సుబ్రహ్మణ్యం సాహితీ విమర్శక వ్యక్తిత్వంలోని వివిధ కోణాలను దృష్టిలో ఉంచుకొని రూపొందించటం జరిగింది అవి–

1. వివిధ ప్రక్రియలలో రచనలు చేసినా సాహితీ విమర్శకులగా ప్రసిద్ధికెక్కి ఉండాలి. లేదా–

2. ప్రభావ పరిశీలనలోగాని, తులనాత్మక అధ్యయనంలోగాని, ప్రక్రియా పరిశీలనలోగాని గణనీయమైన కృషిచేసి ఉండాలి. లేదా

3. ప్రాచ్య పాశ్చాత్యాలంకార శాస్త్రాలలో గాని, వాటిని తెలుగు సాహిత్యానికి అన్వయించటంలోగాని గుర్తింపు పొందిన  విమర్శ చేసి ఉండాలి. లేదా–

4. తెలుగు విమర్శలోని ఏ శాఖలోనైనా చైతన్యవంతమైన విమర్శను నిర్వహించి ఉండాలి. లేదా–

5. సాహిత్య వికాస చరిత్రరంగంలో చెప్పుకోదగిన పరిశోధనాత్మక విమర్శచేసి ఉండాలి. లేదా–

6. పత్రికలలో 'లిటరరీ కాలమ్' నిర్వహించి లబ్ధ ప్రతిష్ఠులై ఉండాలి. లేదా–

7. జీవియస్ సాహిత్యంమీద ప్రామాణికవిమర్శ రచించికాని ప్రచురించికాని ఉండాలి. లేదా–

8. వివిధ ప్రక్రియలలో ప్రసిద్ధులై ఉండి, విమర్శకూడా వెలయించినవారై ఉండాలి.

ఇంతవరకు జీవియస్ సాహితీపురస్కారాన్ని అందుకొన్నవారు: ప్రసిద్ధ విమర్శకులు, రచయిత శ్రీ ఆర్.యస్. సుదర్శనంగారు (1996): ప్రముఖ పరిశోధకులు డాక్టర్ కొత్తపల్లి వీరభద్రరావుగారు (1997); ఈ సంవత్సరం (1998) పురస్కారాన్ని అందుకొంటున్నవారు ప్రసిద్ధ భాషాసాహిత్య విమర్శకులు, 'చేరాతలు' సాహితీకాలమ్ నిర్వాహకులు డాక్టర్ చేకూరి రామారావుగారు.

జీవియస్ సాహితీ కళాపీఠం ప్రథమ ప్రచురణ 'చందన', అది ఆచార్య జి.వి. సుబ్రహ్మణ్యంగారి షష్టిపూర్తి అభినందన సంచిక(1996); ప్రముఖ పరిశోధకులు డాక్టర్ కొత్తపల్లి వీరభద్రరావుగారు (1997); ఈ సంవత్సరం(1998) పురస్కారాన్ని అందుకొంటున్నవారు ప్రసిద్ధ భాషాసాహిత్య విమర్శకులు, 'చేరాతలు' సాహితీకాలమ్ నిర్వాహకులు డాక్టర్ చేకూరి రామారావుగారు.

జీవియస్ సాహితీ కళాపీఠం ప్రథమ ప్రచురణ 'చందన', అది ఆచార్య జి.వి. సుబ్రహ్మణ్యంగారి షష్టిపూర్తి అభినందన సంచిక(1996); ఎన్.సి.సి. గ్రూప్ ఛైర్‌మన్ శ్రీ ఎ.వి.యస్ రాజుగారి భక్తి కవితా సంపుటి 'రామ రసామృతం' (1997) రెండవ ప్రచురణ. 1996–97లో ఆంధ్రభూమి సచిత్రవార పత్రికలో ధారావాహికంగా ప్రచురింపబడిన జీవియస్ 'సుశీల కథలు' 1997లో కళాపీఠం మూడవ ప్రచురణగా వెలువడింది. నాల్గవ ప్రచురణ 'శ్రీసత్యసాయిస్తుతి, అష్టోత్తరశతి' (1997).

జీవియస్ సాహితీ కళాపీఠం అయిదవ ప్రచురణగా జీవియస్‌గారి సాహితీవ్యాస

సంపుటి 'విభావన' ను ప్రచురించటానికి ఎంతో సంతోషిస్తున్నాం. వివిధ సందర్భాలలో వారు రచించిన 15 వ్యాసాలను ఇందులో సంపుటీకరించాం. సాహితీ ప్రక్రియల మీదా, పద్య కవితా ధోరణులమీదా, ప్రసిద్ధకవి విమర్శకులమీదా, కావ్యాలమీదా, నవలలమీదా, నటజీవితాలమీదా విలువైన పరిశోధనాత్మక వ్యాసాలు గల ఈ సంపుటి వైవిధ్యంతో కూడిన ఆసక్తిని పఠితల కందచేస్తుందని భావిస్తున్నాం.

ఈవ్యాసాలలో చాలవరకు సమకాలీన సాహిత్యానికే సంబంధించినవి ఉండటం చేత నేటి సాహితీ ప్రయోగాలను గురించిన తాజా అంచెనాలు ఎన్నో ఇందులో చోటుచేసి కొన్నాయి. విలువలను వివేచిస్తూ విమర్శ వ్రాసే జీవియస్ పరిశోధన వ్యాసాలు సాహితీ పరిశీలకులకు తోడ్పడతా యని భావిస్తున్నాం.

ప్రతిశబ్దాన్నీ సార్థకంగా ప్రయోగించటంలో కూడా ప్రత్యేకమైన శ్రద్ధతీసికొనే సుబ్రహ్మణ్యంగారు ఈ సంపుటికి పేరు పెట్టటంలో కూడా ఔచిత్యాన్ని పాటించారు. 'విభావన' అనేపేరు జీవియస్ విమర్శ ప్రవృత్తిని ధ్వనింపచేస్తున్నది.

ఎలాగంటే – విభావన అంటే విశిష్టమైన భావన అని ఒక అర్థం చెప్పుకోవచ్చు. ఎన్నుకొన్న అంశంమీద అంతకుముందు ఎవరూ చెప్పని ఏదో ఒక నూత్నాంశాన్ని చెప్పాలనే జిజ్ఞాస సుబ్రహ్మణ్యంగారి విమర్శలో కానవచ్చే వీరవ్రతం. అందువలన వారి విమర్శ నవ్యాలోకం, అభినవలోచనం. (ఈ రెండు కూడా వారి విమర్శ గ్రంథనామాలే). 'విభావన' ఆ ప్రవృత్తికి సంకేతం.

'విభావన' అనే పేర ఒక అర్థాలంకారం ఉన్నది. "విభావనా వినాపి స్యాత్కారణం కార్యజన్మచేత్" – అని చంద్రాలోక నిర్వచనం. కారణం లేకపోయినా కార్యం ఉత్పన్న మైనట్లు వర్ణింపబడితే విభావనాలంకారం. అలంకారం కవి వర్ణనకు సంబంధించింది. కావ్యంలో కవి ఒక అంశాన్ని జరిగినట్లు వర్ణిస్తూ, దానికి హేతువైన కారణం చెప్పకుండా ఉంటే అది చమత్కారం. అలా వర్ణించిన కవితను చదివినప్పుడు కవి చెప్పని కారణాన్ని గురించి పఠిత భావనం చేస్తాడు. ఆ భావనావ్యాపారమే విభావన. 'విభావ్యతే విచార్యతే కారణమస్యా మితి విభావనా' అని విభావనా శబ్దవ్యుత్పత్తి. కారణాన్ని గురించి విశేషంగా భావించటమే ఆశ్రయంగా విభావనాలంకారం ప్రవర్తిల్లుతుంది. అది కావ్యార్థ విమర్శ అవుతుందికూడా. మరొకమాటలో చెప్పాలంటే వ్యంగ్యమైన కావ్యార్థాల వెనుక నున్న కారణాన్ని గాఢంగా భావించటం సాహిత్యవిమర్శ.

జీవియస్ విమర్శ కార్యకారణ సంబద్ధమైన పరిశీలనతో కూడి ఉంటుంది. వారెన్నుకొనే చర్చనీయాంశాల వెనుక ఎందుకు? ఎలా? అనే ప్రశ్నలకు సమాధానాల అన్వేషణ ఉంటుంది. అటువంటి జీవియస్ విమర్శ ప్రవృత్తిని సూచించే పదంగా 'విభావన' ను ఈ గ్రంథనామంగా ఎన్నుకోవటం జరిగింది.

ఈవ్యాస సంపుటిని అంకితంగా తీసికోటానికి ప్రసిద్ధ చరిత్రపరిశోధకులు, రచయితలు, సాంఘిక సేవాతత్పరులుచ వదాన్యులు, సాహితీతపస్వుల అయిన శ్రీ బి.యస్.శాస్త్రిగారు అంగీకరించటం అదృష్టం. జీవియస్ గారికి శాస్త్రిగారంటే గురుగౌరవం. శర్మగారికి జీవియస్ అంటే అవ్యాజమైన స్నేహోల్లాసం. వారిరువురూ కృతికర్త కృతిభర్తలు కావటం సాహితీలోకంలో ఒక ఔచిత్యం! ఒక నిండుదనం! ఆయిరువురి సాహిత్యమూర్తులకూ మా ధన్యవాదాలు.

చరిత్రలో రాజులు కావ్యాలను అంకితం తీసికుంటే మాన్యాలు, అగ్రహారాలు ఇచ్చేవారని వింటాం. చరిత్రలోని రాజుల చరిత్రలకు రత్నకాంతుల నందిస్తున్న శ్రీ బి.యస్.శాస్త్రిగారు జీవియస్ గారి గ్రంథాన్ని తామే ముద్రించి యిచ్చి తమ ఔదార్యాన్నీ, ఔన్నత్యాన్నీ చాటుకొన్నారు. వారికి, రచయిత పక్షానా, మా పక్షానా హృదయపూర్వక ధన్యవాదాలు!

ఆచార్య జి.వి. సుబ్రహ్మణ్యంగారి 63వ జన్మదినోత్సవం సందర్భంగా ఈ వ్యాస సంపుటిని వెలువరించటానికి అంగీకరించినందుకు వారికి మాకృతజ్ఞతలు.

ఈవ్యాసాలు ప్రచురించుకోటానికి అనుమతించిన పత్రికాధిపతులకూ, సంచికల సంపాదకులకూ, సాహితీసంస్థలకూ, ఆకాశవాణికీ, రచయితలకూ మా కృతజ్ఞతాభివందనాలు. ముచ్చటైన ముఖచిత్రాన్ని దిద్ది తీర్చిన సాహితీ శిల్పులు శ్రీ శీలా వీర్రాజుగారికి, అందంగా అక్షరాలంకరణం చేసి అనువుగా ముద్రించిన శ్రీ దత్తసాయి గ్రాఫిక్స్‌వారికీ, విశేషించి శ్రీయుతులు జి.యస్ లక్ష్మీ రవీంద్రనాథ్ గారలకు మా కృతజ్ఞతలు.

జీవియస్ సాహితీ కళాపీఠం నిర్వహించే కార్యక్రమాలకూ, ప్రచురణలకూ మీ అందరి అక్షరాశీస్సులుండాలని కోరుకొంటున్నాం.

హైదరాబాదు **జీవియస్ సాహితీ కళాపీఠం**

10-9-1998

# ఆచార్య జి.వి. సుబ్రహ్మణ్యంగారి సంగ్రహపరిచయం

| | | |
|---|---|---|
| జననం | : | 1935 సెప్టెంబరు 10వ తేది. |
| తల్లిదండ్రులు | : | శ్రీమతి సరస్వతమ్మ : శ్రీగూడ వీర రాఘవయ్య. |
| విద్యార్హతలు | : | ఎం.ఏ., తెలుగు (ఉస్మానియా) (1957) ప్రథములలో ప్రథముడు. పి.హెచ్.డి., తెలుగు (ఉస్మానియా) 1969. |
| ఉద్యోగం | : | ఉస్మానియా విశ్వవిద్యాలయంలో లెక్చరరుగా, రీడరుగా, (1958 – 1979). హైదరాబాదు కేంద్ర విశ్వవిద్యాలయంలో రీడరుగా ఆచార్యునిగా (1979 – 1995). అతిథి ఆచార్యునిగా (1995 – 1998). |
| పదవులు | : | ఆంధ్రశాఖాధ్యాక్షులు – హైదరాబాదు విశ్వవిద్యాలయం – హ్యుమానిటీస్ స్కూల్ డీన్; ఇ.సి మెంబరు (హై.వి). |
| ప్రత్యేకతలు | : | విమర్శకుడు, పరిశోధకుడు, కవి, నాటక నవలా, కథా రచయిత, ఆచార్యుడు, మహావక్త, నటుడు. |
| ప్రస్తుత | | కేంద్ర సాహిత్య అకాడమీ తెలుగు సలహా సంఘ సభ్యుడు; తిరుమల తిరుపతి దేవస్థానం వారి వ్యాపకం: కవిత్రయ మహాభారత వ్యాఖ్యానం ప్రాజెక్టులో సంపాదకుడు; జీవియస్ సాహితీ కళాపీఠం వ్యవస్థాపక అధ్యక్షుడు. |

# బహుమతులు : పురస్కారాలు

| | | |
|---|---|---|
| 1959–1960 | : | ‘వీరరసం’ గ్రంథానికి ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ బహుమతి. |
| 1973–1983 | : | మహావక్త; ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి. |

| | |
|---|---|
| 1982–1983 | : మహోవక్త; ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం. |
| 1982–1983 | : 'రసోల్లాసం' గ్రంథానికి ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ పురస్కారం. |
| 1986 | : 'ఆంధ్ర సాహిత్య విమర్శ : ఆంగ్లప్రభావం' గ్రంథానికి కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం. |
| 1987 | : పైడిపాటి సాహితీ పురస్కారం. |
| 1990–91 | : తెలుగువిశ్వవిద్యాలయం వారు ఉత్తమ పరశోధకునికి ఇచ్చే కీ.శే. తిక్కవరపు రామిరెడ్డి ధర్మనిధి పురస్కారం. |
| 1991 | : తెలుగు విశ్వవిద్యాలయం వారు స్థాపనదినోత్సవం సందర్భంగా ఉత్తమ విమర్శకుని కిచ్చే పురస్కారం. |
| 1991–1992 | : కమలాకర చారిటబుల్ ట్రస్టువారు ఉత్తమ విద్వాంసుని కిచ్చే సర్వేపల్లి రాధాకృష్ణ పురస్కారం. |
| 1992–1993 | : వాసవి ఆర్ట్ థియేటర్స్ వారు ఉత్తమ సాహితీ విమర్శకుని కిచ్చే నవరత్న పురస్కారం. |
| 1994 | : వుండేల విజ్ఞాన కళాపీఠంవారు ఉత్తమ సాహితీ విద్వాంసుని కిచ్చే వుండేల సాహితీ పురస్కారం (మొట్టమొదటిది). |
| 1994 | : కళాకౌముదివారు ఉత్తమ సాహితీ వేత్త కందించే కళాకౌముది సాహిత్య పురస్కారం. |
| 1996 | : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంవారు ఉత్తమ విద్వాసునికి అందించే ఉగాది పురస్కారం. |
| 1996 | : రసమయి రజతోత్సవాలలో డా॥ దేవులపల్లి రామానుజరావు పురస్కారం. |
| 1998 | : వాసవి ఆర్ట్ థియేటర్స్ వారి నీలాజంగయ్య సాహితీ పురస్కారం. |
| 1998 | : యువభారతి వారు ఉత్తమ సాహితీమూర్తి కిచ్చే డాక్టర్ ఇరివెంటి కృష్ణమూర్తి పురస్కారం. |

# పరిశోధన పర్యవేక్షకత్వం

పి. హెచ్.డి., పట్టాలు పొందిన విద్వాంసులు : 20

ఎం.ఫిల్., పట్టాలు పొందిన విద్వాంసులు: 43

# రచనలు

1. వీర రసము (ఆంధ్ర సారస్వతము) – (1961)
   (1960 లో ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ బహుమతి పొందిన గ్రంథం)
2. తిరుపతి వేంకట కవుల కావ్య సమీక్ష (రచన. 1962; ప్రచురణ 1995)
3. సారస్వత సౌరభము (సాహిత్య వ్యాస సంపుటి) – (1970)
4. ప్రథమాంధ్ర మహాపురాణము – ప్రబంధ కథామూలము – (1973)
   (పిహెచ్.డి., సిద్ధాంత వ్యాసము)
5. నవ్యాలోకము (సాహిత్య వ్యాస సంపుటి) – (1973)
6. పిల్లలమఱ్ఱి పినవీరభద్ర కవి కృతులు – సమీక్ష – (1973)
7. శ్రీనాథుని కవితా వైభవము – (1974)
8. పురాణ వాఙ్మయము – (1974 – 1975)
9. తిరుపతి వేంకటకవుల కవితా వైభవము (1977)
10. రసోల్లాసము (సాహిత్య వ్యాస సంపుటి) (1980)
    (ఆంధ్ర ప్రదేశ్ సాహిత్య అకాడమీ వారి 1983 సం॥ ఉత్తమ సాహిత్య విమర్శ పురస్కారం పొందిన గ్రంథం)
11. రామకథ : సాయిసుధ – (1982); (1995)
12. అభినవలోచనం (సాహిత్య వ్యాస సంపుటి) – (1983)

13. ఆంధ్ర సాహిత్య విమర్శ – ఆంగ్ల ప్రభావం – (1983) – (1996)
(1986 కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం పొందిన గ్రంథం)
14. అక్షరాల ఆలోచనలు (సాహిత్య వ్యాస సంపుటి) – (1985)
15. కలంతో కాలమ్ (పత్రికా వ్యాస సంపుటి) – (1985)
16. సాహిత్యచరిత్రలో చర్చనీయాంశాలు (పత్రికా వ్యాససంపుటి) – (1991)
17. జీవియస్ వ్యాసాలు (సాహితీవ్యాసాలు) – (1993)
18. కొలమానమ్ (పత్రికా వ్యాసాలు) – (1995)
19. విశ్వనాథ : నవ్య సంప్రదాయం (వ్యాసాలు) – (1995)
20. జీవియస్ రూపకాలు (నాటకాలు, నాటికలు) – (1996)
21. జీవియస్ : మధురాద్వైతం (కవితా సంపుటి) – (1996)
22. జీవియస్ నవలలు, కథానికలు – (1996)
23. నవయుగ రత్నాలు (వ్యాస సంపుటి) – (1996)
24. అనుశీలన (వ్యాస సంపుటి) – (1996)
25. జీవియస్ పీఠికలు (వ్యాస సంపుటి) – (1996)
26. ముత్యాల ముచ్చట్లు (వ్యాస సంపుటి) – (1996)
27. ఆంధ్రమహాభారతం : అమృతత్వ సాధనం – (1996)
28. జీవియస్ సాహితీ సమాలోచనం (షష్టిపూర్తి ప్రచురణ) – (1996)
29. చందన (షష్టిపూర్తి అభినందన సంచిక) – (1996)
30. సుశీల కథలు (కథలు) – (1997)
31. విభావన (వ్యాస సంపుటి) – (1998)

# విభావనా వీచికలు


| | | |
|---|---|---|
| 1. | ఆధునిక యుగానికి నేత్రద్వయం | 1 |
| 2. | తెలుగులో సాహిత్య ప్రక్రియలు | 9 |
| 3. | ఈయాభైయేళ్ళలో మన సాహిత్యవికాసం | 28 |
| 4. | యాభైయేళ్ళ సాహిత్యంలో పద్యకవిత | 36 |
| 5. | తెలుగులో పద్యకవిత – నవ్యత | 42 |
| 6. | స్వాతంత్ర్య వీరరస మహాకావ్యం | 88 |
| 7. | సత్యసాయితత్త్వకరదీపిక | 105 |
| 8. | మట్టినీ ఆకాశాన్నీ అనుసంధించిన విశ్వంభరకవి సినారె. | 112 |
| 9. | నవ్వుతున్న వజ్రాయుధం | 117 |
| 10. | తరంగ మాధురి | 123 |
| 11. | సంజీవదేవ్ విమర్శ – పరామర్శ | 133 |
| 12. | ప్రయోగవేత్తగా ఆరుద్ర | 153 |
| 13. | విమర్శకుడుగా దేవులపల్లి రామానుజరావు | 157 |
| 14. | మహాకవి క్షేత్రయ్యగా అక్కినేని | 169 |
| 15. | తెలుగు సాహిత్యం ప్రగతి – అవరోధాలు | 177 |